# మరోసారి ఆశీర్వదించండి

**ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మద్దూర్, కోస్గి మండలాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామస్తులు, కొత్తపల్లి మండలంలోని దోరెపల్లి గ్రామానికి చెందిన 80మంది మైనారిటీలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కోస్గి మండలంలోని కడంపల్లి గ్రామానికి చెందిన మహిళలు అంజిలమ్మ, కిష్టమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, కిష్టమ్మ, ఎల్లమ్మ, పెద్ద వెంకటమ్మ, చిన్న వెంకటమ్మ, మంగమ్మ, సాయమ్మ, నీలమ్మ, చంద్రమ్మలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందని, అందరి చూపు బీఆర్‌ఎస్ వైపు ఉందన్నారు.



ప్రచారంలో పాల్గొని జనానికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకులు 6 గ్యారెంటీలను ప్రకటించి ప్రజల్లోకి రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలను మోసం చేసేందుకే ఈ హామీలు చేస్తున్నట్లు ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ ఏం ఒరగబెట్టలేదని, ఓటు బ్యాంకులా మాత్రమే వాడుకోవడం జరిగిందన్నారు. బీఆర్‌ఎస్ ముస్లింల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిని ఆకాంక్షించే వారు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారని, స్కాంలను కోరుకునే వారు కాంగ్రెస్‌లో ఉండిపోతున్నట్లు ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో భారీ మెజార్టీ ఖాయం

**బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి**

కోస్గి, నవంబర్ 11 : కొడంగల్ నియోజకర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కొడంగల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం కోస్గి మండల పరిధిలోని నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి, తోగాపూర్, ముక్తిపాడ్, ముంగిమళ్ల, ముశ్రీఫా, బోల్వన్‌పల్లి, పీసీ తండా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లడుతూ.. కొడంగల్ నియోజవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ 46వేల మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమని ముందే గ్రహించి కామారెడ్డికి పారిపోయాడని ఎద్దేవా చేశారు. దౌల్తాబాద్‌కు జూనియర్ కాలేజీ మంజూరైన విషయం, కోస్గిలో జరుగుతున్న నేషనల్ హైవే పనులు పూర్తి దశకు చేరుకున్న విషయం తెలియదు కానీ, దౌల్తాబాద్‌కు కాలేజీ తెస్తా, రెండేండ్లలో హైవే పనులు పూర్తి చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.11కోట్లు దవాఖానలో ఆపదలో ఉన్న వారికి అందించామన్నారు. తోగాపూర్ గ్రామానికి చెందిన రాధికకు పూర్తిగా ఇల్లు లేకపోవడంతో ఇల్లు కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు. కడంపల్లి, గ్రామానికి చెందిన 20మంది కాంగ్రెస్ నాయకులు పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, వైస్ ఎంపీపీ సాయిలు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, నాయకులు సుభాష్, అంజిలయ్య, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మోహన్‌గౌడ్, రాము నాయక్, వెంకట్ నర్సింహులు, విష్ణు, రాములు, సాయి, దినేశ్ పాల్గొన్నారు.

**కొడంగల్ :** ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హయాంలోనే మైనార్టీలకు ఆదరణ ఏర్పడిందని రెనివెట్ల, మద్దూర్ గ్రామాల మైనార్టీలు పేర్కొన్నారు. శనివారం మద్దూర్ మండల కేంద్రంలోని షా గార్డెన్‌లో మైనార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింల అభ్యున్నతికి అధిక నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రెనివెట్ల గ్రామంలో ఖబ్రస్తాన్, ఈద్గా అభివృద్ధికి రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో రూ.7కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

విద్యాపరంగా ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతో పాటు అన్నింటా సదుపాయాలతో కూడిన సౌకర్యాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ రహ్మాన్, చాంద్‌పాషా, హబీబ్, మహిమూద్, ఇబ్రహీం, జానుమియా, కతల్, నజీమొద్దిన్, నాబీ పాల్గొన్నారు.



కులకచర్ల మండలం రాంరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న పరిగి అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి

# మరింత అభివృద్ధి చేస్తా

**పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి**

**కులకచర్ల మండలంలో వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం**

కులకచర్ల, నవంబర్ 11 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి ప్రచారాన్ని శనివారం ప్రారంభించారు. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయతీ నుంచి ప్రచారం ప్రారంభించిన ఆయన బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాలను వివరించారు. ముజాహిద్‌పూర్, పటేల్‌చెరువుతండా, దాస్యనాయక్‌తండాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, బీఆర్‌ఎస్ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హరికృష్ణ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజు, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందిపల్ వెంకట్, బీఆర్‌ఎస్ నాయకులు మేగ్యనాయక్, రాజప్ప, నర్సింహ, లక్ష్మయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, అల్లాపూర్ సర్పంచ్ శివబాలు నాయక్, రాంరెడ్డిపల్లి సర్పంచ్ సత్యయ్య, ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డి, ముజాహిద్‌పూర్ ఎంపీటీసీ విజయలక్ష్మి, దాస్యనాయక్‌తండా సర్పంచ్ శంకర్‌నాయక్, రాజు, మందిపల్ సర్పంచ్ మఠం ప్రమీల, బీఆర్‌ఎస్ నాయకులు రాజశేఖర్, లింగంపల్లి బీఆర్‌ఎస్ నాయకులు శివకుమార్, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌడాపూర్ మండలంలో...**

చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి, వాల్యానాయక్‌తండా, అడవివెంకటాపూర్, ఈర్లవాగుతండా, విఠలాపూర్, చౌడాపూర్, మందిపల్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

దోమ, నవంబర్ 11: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కొప్పుల ప్రతిమారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం దోమ మండల పరిధిలోని గంజిపల్లి, బడెంపల్లి, దోమ, ఉదన్‌రావుపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, అనుచర మహిళలతో కలిసి ఆయా గ్రామాల్లోని గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం బడెంపల్లి గ్రామ మహిళలతో కలిసి సమావేశం నిర్వహించి ప్రతి మహిళ కుటుంబ సభ్యులు కారు గుర్తుకు ఓటు వేసే విధంగా సూచించాలని చెప్పారు. కార్యక్రమంలో గంజిపల్లి సర్పంచ్ కల్పనావెంకటేష్, బడెంపల్లి పర్పంచ్ కవితాశ్రీనివాస్‌రెడ్డి, దోమ సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ లక్ష్మయ్యముదిరాజ్, కోఆప్షన్ ఖాజాపాషా, మాజీ ఎంపీపీ రాజగోపాలచారి, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు

పూడూరు, నవంబర్ 11 : అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సోదరి అర్చనరెడ్డి, ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మేఘమాల పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం కంకల్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి యువకులు ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. గతంలో గ్రామాల్లోని మహిళలు మంచి నీటికోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని, సీఎం కేసీఆర్ వచ్చాక మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్ల కనెక్షన్ ఇచ్చి నీటి కష్టాలను తీర్చారని చెప్పారు. పరిగి నియోజకవర్గంలో హరీశ్వర్ రెడ్డి, మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేశారని వివరించారు. వీరితో పాటు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గుప్తా, నర్సింహులు, వీరన్న, గోపాల్, అన్వర్, కె.ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

తాండూరు, నవంబర్ 11: ఎన్నికల సమయంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా వినియోగించుకోవాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, తాండూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు సూచించారు. శనివారం తాండూరు ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, ఎన్నికల సిబ్బంది సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అందుకు ఉన్నతాధికారులు సిబ్బందికి కూడా సూచించాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్నవారు పకడ్బందిగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో రేణుకాదేవి, తదితరులున్నారు.

## గ్రామాల్లో జోరుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

గండీడ్, నవంబర్ 11: బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతుందని జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ఇంటింటా జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, బోడి వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రామయ్య, కృష్ణయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

మహ్మదాబాద్, నవంబర్ 11 : గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్‌ఎస్ నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారంలో వారు పాల్గొని బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందినట్లు వివరించారు. మరోసారి సీఎం కేసీఆర్ గెలిస్తే మరెన్నో పథకాలు ప్రవేశ పెట్టి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. అదే విధంగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మఖ్బుల్, నాయకులు బాల్‌రాజ్, సత్యం, నర్సింహులు, తిర్మలేష్ పాల్గొన్నారు.



మహ్మదాబాద్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

గండీడ్, నవంబర్ 11: 13వ తేదీ సోమవారం కులకచర్లలో జరిగే ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని గండీడ్ బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్ తెలిపారు. పరిగి నియోజకవర్గం కులకచర్ల మండలంలో సోమవారం 2 గంటలకు రోడ్డు షో ఉంటుందని ఉమ్మడి మండలం నుండి ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.